జిల్లాలో టిబి తగ్గుముఖం

డిప్యూటీ డిఎంహెచ్ఒ భానునాయక్

ఆకివీడు: జిల్లాలో క్షయవ్యాధి (టిబి) గతం కన్నా తగుముఖం పట్టిందని, ఆ వ్యాధి నివారణ కార్యక్రమం జిల్లా ఇన్‌ఛార్జి, డిప్యూటీ డిఎంహెచ్ఒ బి.భానునాయక్ చెప్పారు. బుధవారం సాయంత్రం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా భానునాయక్ మాట్లాడుతూ గతంలో లక్షకు 250 మంది వరకు క్షయ వ్యాధిగ్రస్తులు ఉండేవారని, ప్రస్తుతం 150 నుంచి వంద వరకు మాత్రమే ఉన్నారని అన్నారు. అయితే వందకన్నా సంఖ్య తగ్గించాలని ప్రయత్నిస్తున్నామన్నారు. ప్రస్తుతం జిల్లాలో 120 మంది వ్యాధిగ్రస్తులు ఉన్నట్లు గుర్తించామన్నారు. రెండు వారాల నుంచి దగ్గు, జ్వరంతో ఆకలి మందగించడం, బరువు తగ్గిన వారు కఫం పరీక్ష చేయించుకోవాలని సూచించారు. అనంతరం వ్యాధిగ్రస్తులకు పోషకాహార పదార్థాలను ఆసుపత్రి వైద్యాధికారి భువన సహకారంతో అందించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, వైద్యులు పాల్గొన్నారు.

కొల్లేరు గోడు వినిపించే..!

ముగిసిన కేంద్ర సాధికార కమిటీ పర్యటన

గ్రామాల్లో పర్యటన, వినతుల స్వీకరణ

సమస్యలు విన్నవించిన ప్రజలు, ప్రజాప్రతినిధులు

సంబంధిత శాఖలతో సమావేశం, పలు ఆదేశాలు జారీ

కమిటీని ప్రజలు కలిసేలా ఏర్పాట్లు చేయడంలో కలెక్టర్ సక్సెస్

వివిధ శాఖల అధికారులతో సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర సాధికార కమిటీ సభ్యులు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి, సిటీ

కొల్లేరు అధ్యయనానికి విచ్చేసిన కేంద్ర సాధికార కమిటీ కమిటీకి కొల్లేరు ప్రజలు తమ గోడు చెప్పుకున్నారు. ప్రజాసంఘాలు, ప్రజాప్రతినిధులు కొల్లేరు ప్రజల కష్టాలను కమిటీ సభ్యులకు వివరించారు. సిపిఎం ప్రతినిధి బృందం కొల్లేరు ప్రజల సమస్యలపై పూర్తివివరాలతో కమిటీకి వినతిపత్రం అందించింది. కొల్లేరును మూడో కాంటూరుకు కుదించాలని, జిరాయితీ, డి ఫారం పట్టా భూములను వెంటనే ఇవ్వాలంటూ కొల్లేరు ప్రజలు దశాబ్దాలుగా పోరాటం చేస్తున్నారు. ఈ తరుణంలో కేంద్ర సాధికార కమిటీ సభ్యులు చంద్రశేఖర్ గోయల్, డాక్టర్ జెఆర్.భట్, జి.భానుమతి, సునీల్ లిమాయే, ప్రకాష్ చంద్ర భట్‌తో కూడిన బృందం రెండు రోజులు కొల్లేరులో పర్యటించింది. తొలిరోజు మంగళవారం కొల్లేరు గ్రామాలైన శ్రీపర్రు, కలకుర్రు, పెద్దఎడ్లగాడి, కొల్లేరుకోట గ్రామాల్లో పర్యటించింది. రెండో రోజు బుధవారం కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశపు మందిరంలో కొల్లేరు ప్రజల నుంచి వినతులు స్వీకరించింది. సాధికార కమిటీకి కొల్లేరు ప్రజలు తమ బాధలను, కష్టాలను కూలంకుషంగా వివరించారు. బుధవారం వేలాదిగా ఏలూరు తరలొచ్చిన కొల్లేరు ప్రజల నుంచి వినతులు స్వీకరించిన కమిటీ పలు శాఖల అధికారులతో ప్రత్యేకంగా సమావేశమైంది.

కొల్లేరులో పర్యావరణం, కాలుష్యం, డ్రెయిన్లు, రోడ్లు నిర్వహణపై వివరాలు కోరిన కమిటీ

కొల్లేరు ప్రజల నుంచి వినతులు స్వీకరించిన అనంతరం పర్యావరణం, కాలుష్యం, ఇరిగేషన్, పంచాయతీరాజ్, రహదారులు, భవనాలు, ఏలూరు నగరపాలక సంస్థ, ఆర్‌డబ్ల్యుఎస్ తదితర అధికారులతో కమిటీ సభ్యులు సమీక్షించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు చంద్రశేఖర్ గోయల్ మాట్లాడుతూ ఉప్పుటేరులోకి కలిసే ఇరిగేషన్ డ్రెయిన్లు, డ్రెయిన్ల ద్వారా కొల్లేరులోకి వచ్చే కాలుష్యం నివారణకు తీసుకుంటున్న చర్యలు, డ్రెయిన్ల డీసిల్టింగ్‌పై నివేదిక సమర్పించాలని ఇరిగేషన్ శాఖ ఎస్ఇ నాగార్జునరావును ఆదేశించారు. కొల్లేరు ఐదో కాంటూరు పరిధిలో 47 నాన్-నోటిఫైడ్ డ్రెయిన్లు, ఐదో కాంటూర్ అవతల 67 నోటిఫైడ్ డ్రెయిన్లు ఉన్నాయని అధికారులు కమిటీకి తెలిపారు. ఇవన్నీ ఉప్పుటేరులో

వినతులిచ్చేందుకు వచ్చిన కొల్లేరు మహిళలు

కలుస్తాయని వివరించారు. కొల్లేరును వన్యప్రాణి అభయారణ్యంగా ప్రకటించక ముందు కొల్లేరు గ్రామాల్లోని అంతర్గత రోడ్లు, గ్రామాలను కలిపే లింక్ రోడ్లు, ప్రస్తుతం వాటి నిర్వహణ, కొత్తగా నిర్మించే రోడ్ల నిర్వహణలో ఉన్న సమస్యలపై నివేదిక అందించాలని పంచాయతీరాజ్ ఎస్ఇ రమణమూర్తిని కమిటీ సభ్యులు ఆదేశించారు. అనంతరం ఏలూరు నగర పారిశుధ్య వ్యర్థాలు, వ్యర్థాల సుద్దీకరణ సామర్థ్యం, కొల్లేరులో కలిసే ఏలూరు నగరంలోని పారిశుధ్య వ్యర్థాలకు సంబంధించిన వివరాలపై నివేదిక సమర్పించాలని ఏలూరు నగర పాలక సంస్థ కమిషనర్‌ను కమిటీ సభ్యులు ఆదేశించారు. ఏలూరు నగరపాలక సంస్థ కమిషనర్ భానుప్రతాప్ మాట్లాడుతూ ఏలూరు నగరంలో 32 ఎంఎల్‌డి వ్యర్థాలు విడుదలవుతాయని, వీటిలో పారిశుధ్య వ్యర్థాలు ఏడు ఎంఎల్‌డి ఉంటాయన్నారు. ఐదు ఎంఎల్‌డి వ్యర్థాలను శుద్ధి చేసే ప్లాంట్ ఏలూరులో ఉందన్నారు. మరో 50 ఎంఎల్‌డి వ్యర్థాల సుద్దీకరణ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మిగిలిన వ్యర్థాలు తమ్మిలేరు ద్వారా కొల్లేరులో కలుస్తున్నాయని కమిటీ సభ్యులకు వివరించారు. కొల్లేరు పరిధిలో పర్యావరణం, కాలుష్య పరిస్థితులు, చేపల పెంపకానికి వినియోగించే నీరు, తాగునీటి కాలుష్యం, పరిశ్రమల ద్వారా కొల్లేరులోకి వెళ్లే వ్యర్థాల కారణంగా కలిగే కాలుష్యం తదితర వివరాలపై సవివరమైన నివేదిక సమర్పించాలని కాలుష్య నియంత్రణ మండలి ఇఇ వెంకటేశ్వరరావును కమిటీ సభ్యులు ఆదేశించారు. కొల్లేరులో తాగునీరు, భూగర్భ జలాలు, డ్రెయిన్లలో కాలుష్యాలను ఎప్పటికప్పుడు పరిశీలించడం జరుగుతుందని కాలుష్య నియంత్రణ మండలి ఇఇ వెంకటేశ్వరరావు కమిటీకి తెలియజేశారు. కొల్లేరులో ఎన్ని రకాల చేపల పెంపకం జరుగుతుంది, కాలుష్య నీటిలో ఉత్పత్తి అయ్యే చేపల వినియోగం కారణంగా అనారోగ్య సమస్యలు, చేపల పెంపకానికి వినియోగించే రసాయనిక ఎరువులు, పురుగుమందుల వివరాలు, వాటి కారణంగా కొల్లేరులో కలిగే కాలుష్యం తదితర విషయాలపై నివేదిక సమర్పించాలని మత్స్య శాఖాధికారులను కమిటీ సభ్యులు ఆదేశించారు. మత్స్యశాఖ కమిషనర్ రమాశంకర్ నాయక్ మాట్లాడుతూ బుడమేరు ద్వారా విజయవాడ నగరంలోని వ్యర్థాలు కొల్లేరులో కలుస్తున్నాయని వివరించారు. కమిటీ కోరిన సమాచారాన్ని సంబంధిత శాఖల అధికారులు జిల్లా కలెక్టర్ ద్వారా త్వరితగతిన పంపాలని కమిటీ సభ్యులు ఆదేశించారు. డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణరాజు, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ, ఎంఎల్‌ఎలు కామినేని శ్రీనివాస్, చింతమనేని ప్రభాకర్, పత్సమట్ల ధర్మరాజు, అటవీ శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంతరాము, అటవీశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ అజయ్‌కుమార్ నాయక్, ఎస్‌పి కె.ప్రతాప్ శివకిషోర్, డిఎఫ్ఒలు శుభం, విజయ, డిఆర్ఒ వి.విశ్వేశ్వరరావు, ఆర్‌డిఒ అచ్యుత్ అంబరీష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం కమిటీ సభ్యులను కలెక్టర్ కె.వెట్రిసెల్వి దుశ్శాలువా, మెమెంటోలతో సత్కరించారు.

కమిటీని ప్రజలు కలిసేలా విస్తృత ఏర్పాట్లు

కొల్లేరు అధ్యయనానికి విచ్చేసిన సాధికారిక కమిటీ సభ్యులను ప్రజలు కలిసేలా ఏర్పాట్లు చేయడంలో జిల్లా కలెక్టర్ విజయవంతమయ్యారనే చర్చ సాగింది. కొల్లేటికోటలో ఏర్పాటు చేసిన సభతోపాటు వివిధ గ్రామాల్లో ప్రజలు కమిటీ సభ్యులను కలిసి తమ గోడు వినిపించేందుకు అవకాశం దక్కింది. గోదావరి సమావేశ మందిరంలో కమిటీ సభ్యులను కలిసి అన్ని గ్రామాల ప్రజలు వినతులు అందించేలా పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. కొల్లేరు ప్రజల సమస్యలు కమిటీకి చేరేలా అన్ని చర్యలూ కలెక్టర్, జిల్లా అధికారులు తీసుకున్నారనే చర్చ జనాల్లో నడిచింది.

'తల్లికి వందనం వర్తింపజేయాలి

అంగన్వాడీలు, మున్సిపల్ కార్మికుల ఆందోళనలు

ప్రజాశక్తి - వీరవాసరం

తల్లికి వందనం పథకాన్ని అంగన్వాడీలకు వర్తింపజేయాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎం.ఆంజనేయులు మాట్లాడుతూ పిల్లల చదువుల కోసం తల్లికి వందనం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాన్ని అంగన్వాడీలకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగి అనే పేరిట అంగన్వాడీలకు పథకాన్ని తిరస్కరించడం దారుణమని అన్నారు. గత ప్రభుత్వంలో అమ్మఒడి అంగన్వాడీలకు వర్తించిందని గుర్తు చేశారు. స్కీమ్ వర్కర్లుగా, గౌరవ వేతనంతో బతికే అంగన్వాడీలకు అన్ని సంక్షేమ పథకాలూ వర్తింపజేయాలన్నారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ సుబ్బారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ నాయకులు సత్యవతి, నిర్మల, లక్ష్మి, ఎస్తేరు, పార్వతి పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం: మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళన

వీరవాసరంలో డిటికి వినతిపత్రం అందజేస్తున్న నేతలు

మున్సిపల్ కార్మికుల పిల్లలకు 'తల్లికి వందనం' ఇవ్వాలి

తాడేపల్లిగూడెం: మున్సిపల్ కార్మికుల పిల్లలకు 'తల్లికి వందనం' వర్తింపజేయాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర కార్యదర్శి ధనాల వెంకట్రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా బుధవారం స్థానిక మున్సిపల్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం రాష్ట్ర విప్, ఎంఎల్ఎ బొలిశెట్టి శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ధనాల వెంకట్రావు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు ఆదాయ పరిమితితో సంబంధం లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ వర్తింపజేస్తామని హామీ ఇచ్చినా, అమలులో పట్టించుకోవడం లేదని విమర్శించారు. మున్సిపల్ కార్మికులకు సంక్షేమ పథకాలన్నీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎబి.శ్రీనివాస్, జయరామకృష్ణ, కొడమంచిలి బాబు, కోరు విజయ్‌కుమార్, టి.దుర్గా, పి.ప్రవీణ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

40 గ్రూపులకు కిసాన్ డ్రోన్లకు రూ.3.14 కోట్లు

సన్న, చిన్నకారు రైతులకు రాయితీపై పరికరాలకు రూ.3.84 కోట్లు

కలెక్టర్ చదలవాడ నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం

వ్యవసాయంలో సాంకేతికతను వినియోగించి అధిక లాభాలు పొందేందుకు రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. బుధవారం కలెక్టరేట్లో వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన వ్యవసాయ యంత్ర పరికరాలు రాయితీపై పంపిణీ, సబ్సిడీ విడుదల చేపట్టారు. రాయితీ సబ్సిడీకి సంబంధించిన చెక్కులను కలెక్టర్ చేతుల మీదుగా రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ జిల్లాకు 80 శాతం సబ్సిడీతో 40 డ్రోన్లు ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించుకోగా, లక్ష్యానికి మించి 41 డ్రోన్లను కేటాయించినట్లు తెలిపారు. ఇప్పటికే 15 డ్రోన్లను రైతులకు అందజేయడంతోపాటు సబ్సిడీ మొత్తాన్ని కూడా రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. రానున్న 15 రోజుల్లో మిగిలిన డ్రోన్లు అందజేస్తారన్నారు. జులై 15లోపుగా డ్రోన్లు కావలసిన రైతులకు సబ్సిడీపై అందజేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. 709 మంది సన్న, చిన్నకారు రైతులకు రూ.8.99 కోట్లు విలువైన వ్యక్తిగత యంత్ర పరికరాలను రూ.3.84 కోట్ల రాయితీపై పంపిణీ చేశామన్నారు. వీటిలో 83 ట్రాక్టర్‌తో నడిచే యంత్ర పరికరాలు, 54 రోటవేటర్లు, 157 బాటరీ స్ప్రేయర్లు, 78 పవర్ స్ప్రేయర్లు, 4 పవర్ వీడర్లు, 4 బ్రష్ కట్టర్లు, 329 పవర్ టిల్లర్లు ఉన్నాయని, వీటిని రైతులకు ఇంటి వద్దే అందజేసినట్లు తెలిపారు. జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం సబ్సిడీపై అందజేసిన వ్యవసాయ పరికరాలను కచ్చితంగా వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖాధికారి జెడ్.వెంకటేశ్వరరావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు మురళీకృష్ణ, కె.శ్రీనివాస్, సిహెచ్.శ్రీనివాస్, అనిల్ కుమారి, రమేష్, రాఘవేంద్రరావు, ఎఒ రాధిక ప్రియదర్శిని, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

సబ్సిడీ విడుదలకు సంబంధించిన చెక్కు అందిస్తున్న జిల్లా కలెక్టర్

ఎస్ఎఫ్ఐ ఆలిండియా మహాసభను జయప్రదం చేయాలి

ఉపాధ్యాయ ఎంఎల్‌సి బి.గోపీమూర్తి

ప్రజాశక్తి - భీమవరం

కేరళలోని కోజికోడ్‌లో జరగబోయే ఎస్ఎఫ్ఐ 18వ అఖిల భారత మహాసభను జయప్రదం చేయాలని ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి బి.గోపీమూర్తి పిలుపునిచ్చారు. స్థానిక పిడిఎఫ్ కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ మహాసభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఎస్ఎఫ్ఐ నేతలతో కలిసి గోపీమూర్తి బుధవారం ఆవిష్కరించి మాట్లాడారు. భారతదేశ స్వాతంత్ర ఫలాలు అందరికీ దక్కాలని, అది జరగాలంటే విద్య ద్వారా మాత్రమే సాధ్యమని అన్నారు. 55 ఏళ్లుగా దేశంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎస్ఎఫ్ఐ అలుపెరగని పోరాటం సాగించడం అభినందనీయమన్నారు. భగత్ సింగ్, అల్లూరి వంటి స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తితో అందరికీ విద్య అందాలని, విద్యార్థి ఉద్యమాల రథసారథిగా నిరంతరం పోరాటాలు, ఉద్యమాలతో ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు ఎస్ఎఫ్ఐ పిడికిలి బిగించి పోరాడుతుందన్నారు. తాను విద్యార్థి దశలో ఎస్ఎఫ్ఐలో పని చేయడం గర్వకారణంగా ఉందన్నారు. ప్రభుత్వ విద్యారంగ బలోపేతం కోసం, విద్యారంగంలో వస్తున్న సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ నిరంతర పోరాటం కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బి.గణేష్, కార్యదర్శి టి.ప్రసాద్, పట్టణ అధ్యక్షులు పి.సాయికృష్ణ, బి.సింధుజ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఎల్‌సి గోపీమూర్తి

తాగునీరు పసర్ల మయం

సర్వసభ్య సమావేశంలో అధికారుల నిలదీత

ప్రజాశక్తి - నరసాపురం

గ్రామాల్లో ప్రజలకు అందించే తాగునీరు పసర్లు పట్టి అధ్వానంగా ఉందని పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు మండిపడ్డారు. బుధవారం ఎంపిపి సోనీ అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో పలు సమస్యలపై అధికారులను నిలదీశారు. మల్లవరం, కొప్పర్రు, చామకూరిపాలెం, లక్ష్మణేశ్వరం గ్రామాల్లో నీరు సక్రమంగా సరఫరా చేయడం లేదని ఎంపిటిసిలు ఇంజేటి మేరీ, రామకృష్ణ, సర్పంచి బొక్కా రామస్వామి ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ లోకేష్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. చెరువుల ఎలా ఉన్నాయో చూడండి, ఆ నీరు తాగితే ఆస్పత్రి పాలవ్వడం తప్ప మరేమి లేదన్నారు. కనీసం సమస్య గురించి అడిగినా సమాధానం ఇవ్వరని మండిపడ్డారు. దీనిపై సిబ్బందితో చర్చించి రక్షిత నీరందిస్తామని ఎఇ హామీ ఇచ్చారు. ప్రభుత్వం తల్లికి వందనం పథకం కింద నిధులు మంజూరు చేసినా సక్రమంగా తల్లుల ఖాతాల్లో పడటం లేదని కొప్పర్రు ఎంపిటిసి పత్తి సంపూర్ణ లక్ష్మి నిలదీశారు. దీనికి ఎంఇఒ పుష్పరాజ్యం సమాధానమిస్తూ దశలవారీగా సొమ్ము జమవుతుందని తెలిపారు. ఏమైనా సమస్యలుంటే సచివాలయంలో పరిష్కరించుకోవాలని సూచించారు. వైస్ ఎంపిపి ఉంగరాల రమేష్ మాట్లాడుతూ మండలంలోని పలు ఆర్‌అండ్‌బి రహదారులు అసంపూర్తిగా ఉన్నాయని, రాత్రి సమయాల్లో ప్రమాదాలు సంభవిస్తున్నాయని చెప్పారు. తక్షణం మరమ్మతులు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. డ్వాక్రా రుణాల మంజూరు విషయంలో సిబ్బంది చేతివాటం చూపిస్తున్నారని మల్లవరం ఎంపిటిసి మేరీ సమస్య అన్నారు. దీనిపై ఐకెపి ఎపిఎం నాగభూషణం స్పందిస్తూ తక్షణం విచారించి చర్యలు తీసుకుంటామన్నారు.

పది గంటల పని ఉపసంహరించుకోవాలి

ప్రజాశక్తి - తణుకు

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన పది గంటల పని విధానాన్ని ఉపసంహరించుకోవాలని ఈ నెల 20న జరిగే నిరసనల్లో కార్మికులు, ఉద్యోగులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పి.వి.ప్రతాప్ విజ్ఞప్తి చేశారు. బుధవారం స్థానిక వాన్‌బరి పరిశ్రమ వద్ద పని గంటల పెంపుదలను వ్యతిరేకస్తూ సిఐటియు ఆధ్వర్యాన ధర్నా చేపట్టారు. ఎనిమిది గంటల పని విధానం కొనసాగించాలని, లేబర్ కోడ్‌ల అమలు నిలిపివేయాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడగా పి.దక్షిణామూర్తి, వల్లూరి వెంకటేశ్వరరావు, గుబ్బల గోపి, లక్ష్మినారాయణ, హర్షవర్ధన్, కేతా శ్రీనివాస్, బ్రహ్మజీ, నాగేశ్వరరావు, శ్రీనివాస్‌రాజు పాల్గొన్నారు.

సిఐటియు ఆధ్వర్యాన ఆందోళన చేస్తున్న కార్మికులు, ఉద్యోగులు

పంట బోదెపై ఆక్రమణలు తొలగించాలి

కొణితివాడ రైతుల ఆందోళన

ప్రజాశక్తి - వీరవాసరం

సార్వా సమీపిస్తున్న తరుణంలో తమ వరి పంటలకు సాగునీరు అందకుండా కొణితివాడ రోడ్డు పోరంబోకు పొడవునా ఉన్న పంట బోదెపై ఆక్రమణలు తొలగించాలని బుధవారం కొణితివాడకు చెందిన సుమారు వంద మంది రైతులు ఆందోళనకు దిగారు. కొంతకాలంగా వంట బోదెపై పలువురు కొన్నిచోట్ల పంట బోదెలోపల నివాసానికి అనుకూలంగా ఆక్రమించి బోదెపై కల్వర్టు కట్టారు. ఇటీవల కాలంలో వరుసగా పంట బోదెపై అక్రమ నిర్మాణం జరుగుతున్నాయి. విషయం తెలుసుకున్న కొణితివాడ గ్రామస్తులు, రైతులు నిర్మాణాలు నిలిపివేయమని, తమ పంటలకు సాగునీరు అందించేందుకు ఇబ్బంది పడుతున్నామని పెద్దల దృష్టికి తీసుకెళ్లారు. గ్రామస్తులు నిర్మాణదారుల్ని అడిగినప్పటికీ నిర్మాణాలు ఆపలేదు. ఈ తరుణంలో బుధవారం గ్రామస్తులు, పెద్దలు, రైతులు తహశీల్దార్‌కు ఫోన్ చేసి పంట బోదెపై అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని సమస్యను వివరించారు. ఉత్తర పాలెం విఆర్ఒ కడలి శ్రీనివాసరావునుపంపిస్తానని తెలిపారు. తహశీల్దార్ ఆదేశాల మేరకు ఉత్తరపాలెం విఆర్ఒ కడలి శ్రీనివాసరావుతో పాటు కొణితివాడ గ్రామస్తులు, రైతులు అక్రమ నిర్మాణాలు జరిగే ప్రదేశానికి వెళ్లారు. అక్రమ నిర్మాణాలు వెంటనే తొలగించాలని లేనిపక్షంలో తొలగిస్తామని విఆర్ఒ కడలి శ్రీనివాసరావుకు తెలిపారు. విఆర్ఒ శ్రీనివాసరావు స్పందించి ఉత్తరపాలెం పెద్దలను, పంట బోదెపై అక్రమ నిర్మాణాలు చేసుకునే వారి ప్రాంతాలను పరిశీలించారు. ఎట్టి పరిస్థితుల్లో కొద్ది రోజుల వ్యవధిలోనే ఆక్రమణలు తొలగించాలని లేని పక్షంలో చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కొణితివాడ గ్రామస్తులు, రైతులు, పెద్దలు మాట్లాడుతూ ఈ పంట బోదె వెంబడి 130 ఎకరాలు వరి సాగు చేసుకుంటున్నామని తెలిపారు. వెంటనే ఆక్రమణలు తలగించాలని విఆర్ఒ శ్రీనివాసరావును కోరారు.

సికిల్ సెల్ ఎనీమియాపై అవగాహన తప్పనిసరి

డిఆర్ఒ మొగిలి వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - భీమవరం

సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా వైద్యఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పిఎం జన్‌మాన్ కార్యక్రమంలో భాగంగా సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలన మిషన్ అవగాహనా సదస్సుకు ఆయన విచ్చేసి మాట్లాడారు. వ్యాధిని గుర్తించి సకాలంలో చికిత్స చేయించుకోగలిగితే, రోగి మరణించే ప్రమాదం తగ్గుతుందని డిఆర్ఒ అన్నారు. ఈ సమస్య పుట్టుకతో కూడా రావొచ్చునని, సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి ఎర్ర రక్త కణాలను ప్రభావితం చేస్తుందని, దీని కారణంగా శరీరంలో ఎర్ర కణాల లోపం ఏర్పడుతుందన్నారు. అనంతరం సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలన మిషన్ అవగాహనా వాల్‌పోస్టర్, కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఒ జి.గీతాబాయి, డిప్యూటీ డిఎంహెచ్ఒ బి.భానునాయక్, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి డి.లక్ష్మి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రామాంజనేయరాజు, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి పుష్పరాణి, డిఎన్ఎంఒ వి.క్రాంతికుమార్ పాల్గొన్నారు.

ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి

ప్రజాశక్తి - నరసాపురం

ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని పేరెంట్స్ కమిటీ పట్టణ గౌరవాధ్యక్షులు ముచ్చర్ల త్రిమూర్తులు, కన్వీనర్ గూడూరు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక అంబేద్కర్ భవనంలో బుధవారం విద్యార్థి తల్లిదండ్రుల ఐక్య కార్యాచరణ సమావేశం జరిగింది. సమావేశానికి పట్టణంలో వివిధ కార్పొరేట్, ప్రయివేటు స్కూళ్లలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు విచ్చేశారు. ఈ సందర్భంగా త్రిమూర్తులు, శ్రీనివాస్ మాట్లాడుతూ కార్పొరేట్, ప్రయివేటు స్కూళ్లలో ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి అధిక మొత్తంలో ఫీజులు, పుస్తకాల రూపంలో వేలాది రూపాయలు వసూలు దారుణమని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. పేద విద్యార్థులకు కార్పొరేట్, ప్రయివేటు స్కూళ్లలో అడ్మిషన్లు ఇవ్వకుండా సీట్లు అయిపోయాయని, ఫీజు చెల్లించాలని ఒత్తిడి చేయడం దారుణమన్నారు. అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్న సంస్థలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో పేరెంట్స్ కమిటీ సభ్యులు సిహెచ్.రాజేష్, జి.రాజేష్, పి.రామస్వామి, ఎ.సందీప్, ఎమ్‌డి.అజిత్, షేక్ మాషాబి, జి.శ్రీరామ్, ఎ.హనుమంతు, కె.ఈశ్వర్, వి.లక్ష్మీనారాయణ, పిడి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీనివాస్

లక్ష్మి ఆశయాలను నెరవేర్చడమే నిజమైన నివాళి

సంస్మరణ సభలో మాజీ ఎంఎల్ఎ దిగుపాటి రాజగోపాల్

ప్రజాశక్తి - యలమంచిలి

సిపిఎం సీనియర్ నాయకురాలు, మహిళా ఉద్యమ నేత తెన్నేటి లక్ష్మి ఆశయాలను నెరవేర్చడమే, ఆమెకు నిజమైన నివాళి అని సిపిఎం నాయకులు, ఆచంట మాజీ ఎంఎల్ఎ దిగుపాటి రాజగోపాల్ అన్నారు. చించినాడలోని అరుంధతీపేట చర్మకారుల సంక్షేమ సంఘం షెడ్డులో బుధవారం లక్ష్మీ సంస్మరణ సభ ఎం.ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. సభలో రాజగోపాల్ మాట్లాడుతూ సమాజంలో ఎంతోమంది పుట్టడం, మరణించడం సహజమని అన్నారు. అయితే తమ కోసం కాకుండా సమాజం కోసం బతికిన వారు మరణించిన తర్వాత కూడా సజీవంగానే ఉంటారని, ఆ కోవకు చెందిన లక్ష్మి అని కొనియాడారు. భర్త సంపతరావు చించినాడ పోరాటాల్లో పాల్గొని జైలు జీవితం అనుభవించిన కాలంలోనూ చిన్న చిన్న పిల్లలను పోషించుకుంటూ శత్రువులను ఎంతో ధైర్య సాహసాలతో ఎదిరించారని, అటువంటి మహిళా నేత లక్ష్మిని ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. సిపిఎం సీనియర్ నేత కేతా సూర్యారావు మాట్లాడుతూ ఆనాడు 1977-80 మధ్యకాలంలో చించినాడలో భూస్వాములకు, దళిత పేదలకు మధ్య జరిగిన పోరాటంలో సంపతరావు, లక్ష్మీ దంపతులు వీరోచితంగా పాల్గొన్నారని అన్నారు. ఆ సమయంలో భూస్వాములు సంపతరావుపై 35 కేసులు బనాయించి, రెండు మర్డర్ కేసుల్లో ఇరికించినా, ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఎన్నడూ ఇసుమంతైనా నిరుత్సాహానికి గురైన సందర్భం లేదని కొనియాడారు. సిపిఎం నరసాపురం పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సమరశీలంగా పోరాడటమే అమరవీరులకు నివాళి అని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాతిరెడ్డి జార్జి, ఐద్వా జిల్లా నేత సరిపల్లి జయప్రభ, మండల కార్యదర్శి కానేటి బాలరాజు మాట్లాడారు. ముందుగా లక్ష్మీ చిత్రపటానికి తెన్నేటి సంపతరావు, రైతు నాయకులు చినవర్మ, మాజీ ఉప సర్పంచులు రుద్రరాజు సత్యనారాయణరాజు, రుద్రరాజ పెదబాబు తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తొలుత ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి షేక్ వలీ నేతృత్వంలో లక్ష్మీపై రాసి ఆలపించిన గీతాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో నాయకులు జిల్లెల్ల ప్రశాంతి, గొల్ల ఏడుకొండల శ్రీనివాస్, శెట్టిమి భాస్కరరావు, ముస్కూడి జయశ్రీ, లక్ష్మీ సంపతరావు దంపతుల కుమారులు తెన్నేటి శివాజీ, తెన్నేటి స్టాలిన్, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాజగోపాల్

ఉండి మండల వ్యవసాయ అధికారిగా శ్రీనివాస్

ప్రజాశక్తి - ఉండి

ఉండి మండల వ్యవసాయ అధికారిగా నిమ్మల శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎల్ఎ, డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘు రామకృష్ణరాజు ఆదేశాల మేరకు మండలంలోని ప్రజా ప్రతినిధులు నాయకులు సహచర అధికారుల సహకారంతో రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలిపారు. నిమ్మల శ్రీనివాస్ గతంలో ఆకివీడు, భీమవరం మండల వ్యవసాయ అధికారిగా బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకూ మండల వ్యవసాయ అధికారిగా బాధ్యతలు నెరవేర్చిన బి.సంధ్యలో సాధారణ బదిలీల్లో భాగంగా పాలకోడేరు బదిలీ అయ్యారు.

వైసిపిని బలోపేతం చేస్తాం

21న భీమవరంలో విస్తృత సమావేశం

హాజరుకానున్న ఎంఎల్‌సి బొత్స సత్యనారాయణ

ప్రజాశక్తి - భీమవరం టౌన్

ఈ నెల 21న భీమవరం నరసయ్య అగ్రహారంలో వైసిపి భీమవరం నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు పార్టీ భీమవరం ఇన్‌ఛార్జి చినిమిల్లి వెంకటరాయుడు తెలిపారు. బుధవారం రాయలంలో వారి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి ఎంఎల్‌సి, పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్ బొత్స సత్యనారాయణ, 6 నియోజక వర్గాల ఇన్‌ఛార్జులు, జిల్లా నాయకులు హాజరవుతున్నారని తెలిపారు. ప్రతి కార్యకర్తనూ కలుపుకుని పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, భీమవరం నియోజకవర్గంలో వైసిపి అభివృద్ధికి శక్తివంచనలేకుండా పనిచేస్తామని అన్నారు. 21న భీమవరం కోడవల్లి రోడ్‌లోని కెఎస్.రాజు ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10 గంటలకు భీమవరం నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంతోపాటు ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. పార్లమెంట్ ఇన్‌ఛార్జి గూడూరి ఉమాబాల, పట్టణ అధ్యక్షుడు గాదిరాజు రామరాజు, కామన నాగేశ్వరరావు, మేడిద జాన్సన్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎఎస్.రాజు, కోడె యుగంధర్ పాల్గొన్నారు.

కూటమి పాలనలో మహిళలకు రక్షణ లేదు

వైసిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి

ప్రజాశక్తి - భీమవరం టౌన్

కూటమి పాలనలో మహిళలకు రక్షణ లేదని, రాక్షస పాలన సాగుతోందని, మహిళలపై దాడులు పెరిగిపోయాయని వైసిపి మహిళా జిల్లా అధ్యక్షురాలు కోడే విజయలక్ష్మి విమర్శించారు. బుధవారం భీమవరంలో జరిగిన మహిళల సమావేశంలో కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో టిడిపి కార్యకర్త ఓ మహిళను నడిరోడ్డుపై అసభ్య పదజాలంతో దూషించడమే కాకుండా రోడ్డుపై ఈడ్చుకెళ్లి చెట్టుకట్టి చిత్రహింసలకు గురి చేశారని తెలిపారు. ఇది సభ్య సమాజం తలదించుకునే ఘటన అని అన్నారు. టిడిపి కార్యకర్తను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

పాలకొల్లు రూరల్: రాష్ట్రంలో మహిళలు, బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టడంలో కూటమి విఫలమైందని వైసిపి మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి కర్రా జయ సరిత విమర్శించారు. బుధవారం యాళ్ళవానిగరువులో పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు జోగాద ఉమామహేశ్వరరావు, జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి దేవ రాజేష్, వీరా మల్లికార్జునుడు పాల్గొన్నారు.

మానసిక వికాసానికి యోగా దోహదం

ప్రజాశక్తి - కాళ్ల

యోగా సాధన విద్యార్థుల్లో మానసిక వికాసాన్ని పెంపొందించేందుకు ఎంతగానో దోహదపడుతుందని భీమవరం ఎస్‌ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఉన్నత భారత్ అభియాన్ విభాగం కోఆర్డినేటర్ టి.రాంబాబు అన్నారు. బుధవారం కోపల్లె హైస్కూల్‌లో విద్యార్థులకు యోగా తరగతులు నిర్వహించారు. కోపల్లె హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కె.నిర్మలదేవి, కాళ్లకూరు ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురుమూర్తి, జక్కరం మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామరాజు, యోగా శిక్షకులు రమేష్‌రాజు, వంశీ కృష్ణ విద్యార్థులకు యోగాపై ప్రాక్టికల్ సెషన్‌లను నిర్వహించారు. యుబిఎ గ్రామ సమన్వయకర్తలు డాక్టర్ కెఎం.గణేష్, జి.సూరిబాబు, జె.జీవన్ కుమార్, ఆర్.సుబ్బారావు, ఎస్.ధీరజ్ పాల్గొన్నారు.

నూతన విధానంతో ఉత్తమ భవిష్యత్తు

ప్రజాశక్తి - ఆకివీడు

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన నాలుగు సంవత్సరాల డ్యూయల్ మేజర్ డిగ్రీ విధానం విద్యార్థులకు భవిష్యత్తుకు మంచి మార్గదర్శకమని నూతన విధాన ప్రచార కోఆర్డినేటర్ పి.మధురాజు వివరించారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఈ విధానంపై బుధవారం మండలంలోని వివి.గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ఎస్.సుజాత అధ్యక్షతన జరిగిన సమావేశంలో మధురాజు మాట్లాడారు. మొత్తం నాలుగు సంవత్సరాల డిగ్రీలు 12 మేజర్ సబ్జెక్టులు ఉంటాయని, వాటితో పాటు మైనర్ సబ్జెక్టు పేపర్లు కూడా ఉంటాయని ఆయన వివరించారు. రెండు సంవత్సరాల క్రితం వరకూ మూడు సబ్జెక్టులతో డిగ్రీ ఉండేదని అయితే గత రెండు సంవత్సరాల నుంచి ఒక సబ్జెక్టు తోటే డిగ్రీ చదువుతున్నారని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వమువున్న విద్యా సంవత్సరం నుండి డిగ్రీ రెండు సబ్జెక్టులతో నడుస్తుంది అన్నారు. నూతన విధానాల్లో సైన్స్ విద్యార్థులు మూడో సంవత్సరంలో ఒక ఆర్ట్స్ సబ్జెక్టు, ఆర్ట్స్ విద్యార్థులు ఒక సైన్స్ సబ్జెక్టు చదివే అవకాశం ఉంటుందన్నారు. కళాశాల ప్రణాళిక విభాగం కార్యదర్శి పి.బి.ప్రతాప్‌కుమార్, పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షులు గొంట్ల కృష్ణమూర్తి, ప్రణాళికాభివృద్ధి శాఖ సభ్యులు దాసరి సత్యనారాయణ మాట్లాడారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

ప్రజాశక్తి - వీరవాసరం

వీరవాసరం మండల పరిధిలోని కొణితివాడ సబ్‌స్టేషన్‌కు భీమవరం నుండి కొత్త విద్యుత్ లైన్ వేస్తున్న నేపథ్యంలో 19వ తేదీన విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు వీరవాసరం ట్రాన్స్‌కో ఏఈ ఆప్పారావు బుధవారం తెలిపారు. కొణితివాడ, వీరవాసరం సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. కొణితివాడ, మడుగు పోలవరం, వీరవాసరం, నేలపోగుల, పాలమూరు గ్రామ పరిధిలోని ఇండస్ట్రియల్ ఫీడర్‌కు సంబంధించి ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు గమనించాలని సూచించారు.

నేడు డిఎన్‌ఆర్‌లో రాష్ట్రస్థాయి యోగా ప్రదర్శన

ప్రజాశక్తి - భీమవరం

ఈ నెల 19వ తేదీన భీమవరం డిఎన్‌ఆర్ కళాశాలలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి యోగా ప్రదర్శన విజయవంతానికి సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో యోగా ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించి పలు ఆదేశాలను జారీ చేశారు. తాగునీటి ఏర్పాట్లు పక్కగా ఉండాలని, మెడికల్ సిబ్బంది అవసరమైన మందులతో సిద్ధంగా ఉండాలన్నారు. బస్సుల పార్కింగ్‌కు నిర్దేశించిన ప్రదేశంలో ఉంచేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు, డిప్యూటీ స్పీకర్ కె.రఘురామ కృష్ణరాజు, రాజ్యసభ సభ్యులు, శాసనసభ్యులు, హాజరుకానున్నట్లు తెలిపారు.

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి

మొగల్తూరు: ఉపాధ్యాయులు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని ఎంఇఒ శ్యామ్యూల్ జాన్ సూచించారు. పడమటిపాలెంలోని ఎంపిపి ఎస్ పాఠశాలలో విద్యాలు నిర్వహిస్తున్న ఎస్.జాబ్ మొగల్తూరులోని నెంబర్ 2 పాఠశాలకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఎంఇఒ మాట్లాడారు. ఎస్ఎంసి ఛైర్మన్ తోట వీరభద్రరావు, ఉపాధ్యాయులు నాన్సీ, జయప్రకాష్, దేవదాస్, సుజిత్, గంగరాజు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఘర్షణలో గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - నరసాపురం

ఇటీవల మండలంలోని కొత్త నవరసపురంలో జరిగిన వివాహ వేడుకలో జరిగిన ఘర్షణలో వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. ఈ నెల 16వ తేదీ రాత్రి కొత్త నవరసపురంలో ఈడ సూర్యారావు కుమారుడు సతీష్ వివాహం జరుగుతోంది. ఈ వివాహానికి గ్రామానికి చెందిన జవధాని విజయ్ శేఖర్ తన భార్య గీత, ముగ్గురు పిల్లలతో కలిసి వెళ్లాడు. అక్కడ నిర్వహించిన డాన్స్ ప్రోగ్రామ్ వద్ద ఉన్న గ్రామానికి చెందిన ఈడా సునీల్ మద్యం మత్తులో మాటా మాటా పెరిగింది. దీంతో విజయ్ శేఖర్‌ను సునీల్ కొట్టాడు. అక్కడున్నవారు సర్ది చెప్పడంతో విజయ్ శేఖర్ ఇంటికి వచ్చేశాడు. తిరిగి విజయ్ శేఖర్ బట్టలు మార్చుకుని అదే వివాహానికి వెళ్లాడు. రాత్రి 11.45 గంటలకు విజయ్ శేఖర్ తన వద్దకు వచ్చిన సునీల్ నుంచి కాపాడేందుకు అక్కడే ఉన్న మహిళలు ఆయన భార్య గీతకు ఫోన్ చేసి ఆమె భర్తను సునీల్ గోడకేసి కొట్టి, చాకుతో గాయపరిచినట్లు చెప్పారు. వెంటనే ఆమె వెళ్లి చూడగా సునీల్ పక్కనే బండ పక్క, ఎడమ భుజంపై, తల వెనక గాయాలయ్యాయి. అపస్మారక స్థితిలో ఉన్న విజయ్ శేఖర్‌ను బంధువుల సహాయంతో నరసాపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బుధవారం తెల్లవారుజామున విజయ్ శేఖర్ (39) మృతి చెందారు. దీనిపై మృతుని భార్య గీత ఇచ్చిన ఫిర్యాదు మేరకు నరసాపురం రూరల్ ఎస్ఐ కె.శ్రీనివాస్ కేసు నమోదు చేయగా రూరల్ సిఐ దుర్గాప్రసాద్ దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్కులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్కులేషన్ వివరాల కోసం
సెల్: 83339 88814

మెట్టినింటి ముందు వివాహిత ఆందోళన

ప్రజాశక్తి - నరసాపురం


ధర్నా చేస్తున్న బర్రె దుర్గా భవాని

తనకు న్యాయం చేయాలని వివాహిత అత్త వారింటి ముందు ధర్నా చేపట్టిన ఘటన పాత నవరసపురంలో బుధవారం చోటుచేసుకుంది. బాధితురాలి కథనం ప్రకారం నరసాపురం మండలం పెదమైనవానిలంకకు చెందిన మైల గంగరాజు కుమార్తె దుర్గాభవానికి పాత నవరసాపురానికి చెందిన బర్రె శివశంకర్‌కు గత మార్చి 12న వివాహమైంది. కొద్ది రోజులు ఇద్దరు అన్యోన్యంగా ఉన్నారు. తర్వాత భర్త, అత్తమామలు అదనపు కట్నం కోసం వేధిస్తున్నారని భవాని వాపోయింది. ఇంటి నుండి బయటకు గెంటేసి తాళాలు వేయడంతో బాధితురాలు పోలీసులను ఆశ్రయించినా ఫలితం దక్కలేదు. దీంతో ఈ నెల 17వ తేదీన రాత్రి ఇంటికి వెళ్లింది. ఆమెను ఇంట్లోకి రానీయకపోవడంతో ఇంటి ముందే బైఠాయించి ఆందోళన చేపట్టింది. దీంతో ఇంటికి తాళం వేసి భర్త, అత్తమామలు పరారైనట్లు బాధితురాలు తెలిపింది.

ఉపాధి కూలీలు ఐక్యంగా ఉద్యమించాలి

ప్రజాశక్తి - పోడూరు

ఉపాధి కూలీలంతా ఐక్యంగా హక్కుల రక్షణకు ఉద్యమించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎం.మోజేష్ అన్నారు. పోడూరు మండలం తూర్పుపాలెం ఆనందరావుపేటలో బుధవారం ఉపాధి పనులను అయన పరిశీలించారు. ఈ సందర్భంగా మోజేష్ మాట్లాడుతూ ఉపాధి వేతన బకాయిలు వెంటనే వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేయాలన్నారు. అనంతరం మేట్‌లు అరిగెల కిషోర్, కర్ని చిన్నారి, ఎస్.సరోజ, పి.సరళ ఉపాధికూలీలకు టీ, బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారు. కార్యక్రమంలో కె.సంపత్‌రావు, ఎ.సత్తిరాజు, కె.మసేనరావు, సతీష్, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మందుల పంపిణీ

ప్రజాశక్తి - పాలకొల్లు

అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ముగ్గురు రోగులకు 18 వేల రూపాయల విలువైన మందులను వాకర్స్ క్లబ్ తరపున అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, కోశాధికారి పోతుల ఉమాశంకర్ రావు, ఉపాధ్యక్షుడు మానెం బసవరాజు, సభ్యులు పాల్గొన్నారు.

సమన్వయంతో పని చేయాలి : ఎంపిపి

పాలకోడేరు: ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధికి కృషి చేయాలని ఎంపిపి భూపతి రాజు సత్యనారాయణ రాజు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి చంటి రాజు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ వి.రెడ్డియ్య శాఖల వారీగా గత మూడు నెలలు చేపట్టిన అభివృద్ధి సంక్షేమం, వచ్చే మూడు నెలల కాలంలో చేపట్టేపై అభివృద్ధి ప్రణాళికపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడారు. జెడ్‌పిటిసి లక్ష్మీ తులసి, ఉప ఎంపిపిలు నరేష్, ఆదాడ లక్ష్మి తులసీ, తహశీల్దార్ విజయలక్ష్మి, ఇఒపిఆర్‌డి రాంప్రసాద్, సర్పంచులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న హరికుమార్ రాజు

కాంగ్రెస్ బలోపేతానికి సమిష్టి కృషి చేయాలి

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పాతపాటి హరికుమార్ రాజు

ప్రజాశక్తి - కాళ్ల

జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చి, క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసే దిశగా సమిష్టి కృషి చేయాల్సి ఉందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పాతపాటి హరికుమార్ రాజు అన్నారు. కాళ్లకూరులో కాంగ్రెస్ ఉండి నియోజకవర్గ కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి పార్టీ ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వేగేశ్న వెంకట గోపాల కృష్ణంరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా హరికుమార్‌రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ఒక అవకాశం ఇస్తే పేద ప్రజలకు విద్య, వైద్య అందించే అవకాశం ఉందన్నారు. ఎపి పిసిసి అధ్యక్షురాలు వైఎస్.షర్మిల ఈ నెల 29న జిల్లాకు రానున్నారని తెలిపారు. గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి వ్యూహాత్మక కార్యాచరణ జరుగుతుందన్నారు. పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సోము నాగ కేశవబాబు, సోడదాసి గంగయ్య, వారాడ కొండలరావు, కొర్రా శ్రీనివాసయాదవ్, ఎస్.నందీశ్వరరావు, జి.వనమయ్య పాల్గొన్నారు.

వికలాంగ హక్కుల పోరాట సమితి సమావేశాన్ని జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - ఆచంట

ఈ నెల 19న హైదరాబాద్‌లో జరిగే వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ కార్యవర్గ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఎంఆర్‌పిఎస్ జిల్లా ఇన్‌ఛార్జి గొల్లపల్లి శ్రీనివాస్ అన్నారు. ఆచంట మండల కేంద్రంలో విహెచ్‌పి పిఎస్ మండల అధ్యక్షుల చదలవాడ ముత్యాలరావు అధ్యక్షతన వికలాంగుల హక్కుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా ఇన్‌ఛార్జి గొల్లపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ వికలాంగులకు రూ.ఆరు వేలు పెన్షన్ వస్తుందంటే అది మహా జననేత మందకృష్ణ పోరాట ఫలితమేనని అన్నారు. ఎంఆర్‌పిఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి తానేటి చినుబులి, పలివెల పైడియ్య, బత్తిన చిట్టిబాబు మాట్లాడుతూ ఈ నెల 19న జరిగే వికలాంగుల హక్కుల పోరాటం మందకృష్ణ సన్మాన కార్యక్రమాన్ని లక్షలాది వికలాంగులతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎంఆర్‌పిఎస్ ఎంఎస్‌పి గౌరవాధ్యక్షులు కనపాల పెద్దిరాజు, ఉపాధ్యక్షులు చదలవాడ శరత్ మనోహర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు టీషర్టుల పంపిణీ

ప్రజాశక్తి - పాలకొల్లు

దాతలు, ప్రభుత్వం ఇస్తున్న బుక్స్, డ్రెస్, సామగ్రిని పేద విద్యార్థులు ఉపయోగించుకుని మంచి మార్కులు తెచ్చుకొని జీవితంలో స్థిర పడాలని జనసేన పట్టణ ఉపాధ్యక్షులు విన్నకోట గోపి చెప్పారు. పాలకొల్లు 28వ వార్డులోని జివిఎస్ఎస్ఎం మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్లో పారిశ్రామికవేత్త నడపన జగపతి సహకారంతో హెడ్మాస్టర్ భవానీప్రసాద్ రాయపూడి ఆధ్వర్యంలో స్కూలు పిల్లలకు టీ షర్టులు పంపిణీ చేశారు.

ప్లాస్టిక్ రహిత సమాజానికి నడుంబిగించాలి

తాడేపల్లిగూడెం: ప్రజా ప్రతినిధులు అవినీతి రహిత పాలన చేసిన నాడు నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంఎల్ఎ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విజన్ యాక్షన్ ప్లాన్ 2047 యూనిట్ అధికారుల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు, దాతల సహాయ సహకారాలు అందించిన నాడే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. కాలువల్లో చెత్తాచెదారం వేయకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని, వారికి ప్రజలు సహకారం అందించాలని కోరారు. శానిటేషన్ విషయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలన్నారు. అక్రమంగా చెరువులను ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి దాతల సహకారం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ పిఎం.ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు, తహశీల్దార్ సునీల్‌కుమార్, పెంటపాడు తహశీల్దార్ రాజరాజేశ్వరి, డి.రవిబాబు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా విద్యాసామగ్రి విక్రయం

ఎస్ఎఫ్ఐ నేతల ఆందోళన

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

పట్టణంలో శశి స్కూల్ యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విద్యా సామగ్రి అమ్మడాన్ని నిరసిస్తూ బుధవారం ఎస్ఎఫ్ఐ నాయకులు ఆ పాఠశాల వద్ద ఆందోళనకు చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి టి.ప్రసాద్ మాట్లాడుతూ పట్టణంలో పలు ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థల విద్యార్థుల తల్లిదండ్రులను విద్యాసామగ్రి రూపంతో దోచుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. యూనిఫామ్, పుస్తకాలు, ఇతర సామగ్రి ఆ పాఠశాలలోనే కొనాలని తల్లిదండ్రులను ఒత్తిడి చేస్తూ, అసలు ధర కంటే రెండు నుంచి మూడు రెట్లు అధికంగా అమ్ముతూ తల్లిదండ్రుల జేబులు గుల్ల చేస్తున్నాయన్నారు. విషయాన్ని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఎ.నాగేశ్వరరావుకు ఫోన్ ద్వారా తెలియజేయగా ఆయన జిల్లా కలెక్టర్ సమావేశంలో ఉన్నందున ఆయన ఆదేశాలతో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ నగదేవి శశి స్కూల్ వద్దకు చేరుకున్నారు. కళాశాల యాజమాన్యం ప్రిన్సిపల్ ను లోపలికి అనుమతించకుండా పర్యవేక్షించడానికి మీకు సంబంధం లేని విషయమని అడ్డుకున్నారు. ఈ సమాచారం ఆ అధికారి తెలియజేయగా తాను పర్యవేక్షించి వారికి షోకాజు నోటీసు ఇస్తానని తెలియజేయడంతో సంఘం సభ్యులు ఆందోళన విరమించారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు ప్రయివేటు పాఠశాలల్లో విస్తృత తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బి.గణేష్, పట్టణ నాయకులు నాగేంద్రబాబు, టి.రవిబాబు, మణికంఠ, గణేష్, సింధు పాల్గొన్నారు.

హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ స్కూల్ ఏర్పాటు

ఆర్‌టిసి డిపో మేనేజర్ సత్యనారాయణ మూర్తి

ప్రజాశక్తి - భీమవరం టౌన్

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నట్లు భీమవరం డిపో మేనేజర్ పిఎస్ సత్యనారాయణ మూర్తి తెలిపారు. బుధవారం భీమవరం ఆర్‌టిసి డిపోలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తేలికపాటి లైసెన్స్ కలిగి ఉన్నవారికి ఆర్‌టిసి శుభవార్త అని, భారీ వాహన రంగంలో డ్రైవర్ల కొరతను దృష్టిలో ఉంచుకొని ఆర్‌టిసి హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ స్కూల్ సర్టిఫికెట్‌తో లైట్ మోటార్ వెహికల్ లైసెన్స్‌ను హెవీ లైసెన్‌గా పొందటానికి నిపుణులతో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. బ్యాచ్‌కు 16 మందికి 32 రోజులపాటు శిక్షణ అందిస్తున్నామని, మొదటి బ్యాచ్ పూర్తి అయిన తరువాత రెండో బ్యాచ్ ప్రారంభమవుతుందని తెలిపారు. శిక్షణకు లైట్ మోటార్ వెహికల్ లైసెన్స్ పొంది ఏడాది అయి ఉండాలని తెలిపారు. హెవీ వాహన లైసెన్స్ కోసం ఎల్ఎల్ఆర్ తీసుకొని ఉండాలని, కనీస వయస్సు 20 సంవత్సరాలు దాటి ఉండాలని తెలిపారు. త్వరలో డ్రైవింగ్ క్లాసులు ప్రారంభిస్తున్నామని అన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మరిన్ని వివరాలకు 73829 24754కు సంప్రదించాలని అన్నారు. అసిస్టెంట్ మేనేజర్ వై.సురేష్, ట్రెయినర్ పాల్గొన్నారు.

పెనుగొండలో పల్లెపల్లెకూ మన పితాని

పెనుగొండ: రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి ముందుకు తీసుకెళ్లోందని ఎంఎల్ఎ పితాని సత్యనారాయణ తెలిపారు. బుధవారం పల్లి పల్లెకూ మన పితాని కార్యక్రమంలో భాగంగా చిన్నమాల, నడిపూడి పంచాయతీలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పితాని మాట్లాడుతూ ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. గుత్తుల లోకేష్, బాబు రాజేంద్రప్రసాద్, బ్రహ్మాజీ, నాయకులు పాల్గొన్నారు.

రొయ్యల చెరువులో పురుగుల మందు

చనిపోయిన రొయ్యలు

పోలీసు స్టేషన్లో రైతు ఫిర్యాదు

వీరవాసరం: మండలం నేలపోగుల గ్రామంలో రొయ్యల చెరువులో గుర్తుతెలియని వ్యక్తులు పురుగుమందు కలపడంతో సంబంధిత రైతు తీవ్రంగా నష్టపోయాడు. రైతు సామంతుల రామారావు మాట్లాడుతూ కొంతకాలంగా రొయ్యల సాగు చేస్తున్నానని, ఎప్పటిలాగే బుధవారం ఉదయం చెరువు వద్దకు వెళ్లగా చెరువులోని రొయ్యలు చనిపోయాయని ఆవేదన వ్యక్తం చేశాడు. రెండున్నర ఎకరాల్లో సాగు చేస్తున్న రొయ్యల చెరువులో రొయ్యలు చనిపోవడంతో సుమారు రూ.మూడు లక్షలు నష్టపోయినట్టు తెలిపాడు. గతంలో ఒక వ్యక్తికి తనకు ఉన్న తగాదా నేపథ్యంలోనే ఆ వ్యక్తి ఉద్దేశపూర్వకంగా రొయ్యల చెరువులో పురుగుమందు కలిపాడని తెలిపాడు. ఈ మేరకు వీరవాసరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు.

సీతారత్నం కుటుంబానికి నేతల పరామర్శ

ప్రజాశక్తి - మొగల్తూరు

రేషన్‌డీలర్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాధవ నాయుడు

ఇటీవల మృతి చెందిన మొగల్తూరు రేషన్ డీలర్ గుండు సీతారత్నం కుటుంబ సభ్యులను బుధవారం మాజీ ఎంఎల్ఎ బండారు మాధవ నాయుడు, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు, నరసాపురం మున్సిపల్ వైస్ ఛైర్మన్ కొత్తపల్లి నాని పరామర్శించారు. సీతారత్నం కుమారులు టిడిపి పట్టణ కార్యవర్గ సభ్యుడు గుండు శ్రీనివాస్, రామకుమార్‌ను పరామర్శించి సానుభూతి తెలిపారు. వారి వెంట టిడిపి నేతలు బండారు పటేల్ రాజా నాయుడు, కె.ముత్యాలరావు, బస్వాని ఏడుకొండలు, కవురు నాగేశ్వరరావు, పిఎంఎ.రాజు, కొల్లాటి బోగరాజు, అనంతరం సిపిఎం నాయకులు యడ్ల చిట్టిబాబు, ఆదూరి సాంబమూర్తి పరామర్శించారు

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా

A.A.C.F. No. 119/2024

Between:
M/s. Shriram Chits (India) Pvt. Ltd., Tanuku (Formerly known as M/s. Shriram Chits Pvt. Ltd, Tanuku)
...Petitioner/ D.Hr
AND
K.Narasimha Murthy and Others
...Respondents/ Opponents

Opp-2. Katta Jai Sai Akhil, S/o. Katta Srinivasu, Hindu, Male, a/a. 27 years, H.No. 16-40-4, NGO Colony, Tanuku, W.G.Dist.,

పై నంబరు దావాలో అపోనెంట్స్ OP2 అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్ట్రర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం **ది. 24-06-2025వ తేదీన వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం 10.30 ని॥లకు** శ్రీ డిప్యూటీ రిజిస్ట్రర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 24-06-2025

(శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
M/s. శ్రీరామ్ చిట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్ప్యూటెంట్
E.SRINIVASA BABU
Advocate, Eluru

ప్రకటన

మహారాజశ్రీ నరసాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

ఐ.పి.నెం.24/2023

I.P.11/2024

1.గన్నాబత్తుల నాగేంద్ర, వెంకట సత్యనారాయణ, రామాలయం వీధి, చామకూరివారిపాలెం, నరసాపురం మండలం, ప.గో.జిల్లా.
2.గన్నాబత్తుల దేవి, నాగేంద్ర, రామాలయం వీధి, చామకూరివారిపాలెం, నరసాపురం మండలం, ప.గో.జిల్లా. ...పిటీషనర్స్
మరియు
గుత్తుల శ్రీనివాసరావు @ రాయుడు మరియు 22 Others ...రెస్పాండెంట్స్

పై నెంబరు ఇన్సాల్వెన్సీ పిటీషన్‌లో పిటీషనర్స్ 1 నుండి 22 రెస్పాండెంట్స్‌కు చెల్లించ వలసిన బాకీ చెల్లించలేని పరిస్థితిలో పిటీషనర్‌లు తమను దివాళా కోరు దారులుగా డిక్లేర్ చేయమని కోరుచూ పై నెంబరున ఇన్సాల్వెన్సీ పిటీషన్ దాఖలు చేసుకొని యున్నారు. 1 నుండి 22 రెస్పాండెంట్లుకు గాని మరి ఏఇతరులకు గాని సదరు పై నెంబరు పిటీషన్‌లో ఏమైనా అభ్యంతరములు ఉన్నయెడల ది.27-06-2025 సం.రం తేదీన ఉదయం గం.10.30 ని॥లకు శ్రీకోర్టు వారి యెదుట స్వయంగా గాని, అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరై పై పిటీషన్ నందు ఏమైనా అభ్యంతములు ఉన్నయెడల తెలియజేసుకోవలెను. లేనియెడల పై పిటీషన్ మీ పరోక్షమున తీర్మానించబడునని దరిమిలా వచ్చే ఆక్షేపణలు ఏమి పిటీషనర్లను బైండ్ చేయవని యిందు మూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

కామన బాల సత్యనారాయణ
నరసాపురం పిటీషనర్స్ తరపు అడ్వకేట్
తేది.17-06-2025 నరసాపురం.

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా

A.A.C.F. No. 53/2020

Between:
M/s. Shriram Chits (India) Pvt. Ltd., Tanuku (Formerly known as M/s. Shriram Chits Pvt. Ltd, Tanuku)
...Petitioner/ D.Hr
AND
AVR Traders and Others
...Respondents/ Opponents

Opp-2. Vallabapuram Nageswara Rao, S/o. Lakshman Rao, D.No. 27-21-55/1, Postal Colony, NR Peta, Eluru Office Subordinate.
O/o. SPL Deputy Collector, Polavaram Irrigation Project, Right Main Canal, Unit-II, Eluru.

పై నంబరు దావాలో అపోనెంట్స్ OP2 అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్ట్రర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం **ది. 24-06-2025వ తేదీన వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం 10.30 ని॥లకు** శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 24-06-2025

(శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
M/s. శ్రీరామ్ చిట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్ప్యూటెంట్
E.SRINIVASA BABU
Advocate, Eluru

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా

A.A.C.F. No. 51/2020

Between:
M/s. Shriram Chits (India) Pvt. Ltd., Tanuku (Formerly known as M/s. Shriram Chits Pvt. Ltd, Tanuku)
...Petitioner/ D.Hr
AND
Sri Srinivasa Krishna & General Merchants and Others
...Respondents/ Opponents

Opp-4. Sivakoti Naga Raju, S?o. Dorayya, Hindu, Male, a/a 42 years, Office Subordinate, O/o. Deputy Executive Engineer, Public Health Division, Bhimavaram, W.G.Dist.,

Opp-6. Sunkara Chiranjeevi Venkata Subbarao Chowdary, S/o. Abbulu, Junior Asst., Gramapanchayati, Ballipadu, Attili Mandal, W.G.Dist.,

పై నంబరు దావాలో అపోనెంట్స్ OP4 & OP6 అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం **ది. 24-06-2025వ తేదీన వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం 10.30 ని॥లకు** శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 24-06-2025

(శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
M/s. శ్రీరామ్ చిట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్ప్యూటెంట్
E.SRINIVASA BABU
Advocate, Eluru

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT BHIMAVARAM, W.G.DIST

A.A.C.F.No.1/2025

Between:
Margadarsi Chit Fund (P) Limited, Eluru BR ...Petitioner/Disputant
And
Buddala Venkata Rama Rao and Others ...Respondents/Opponents

OP3: Buddala Vijay Babu, S/o.Buddala Venkata Rama Rao, Hindu, Male, a/a 41 Yrs, Occupation : Business, Liquor Syndicate Business & Property Holder, Tadepalligudem, W.G.Dist., R/o.D.No. 7-28-9/8, Road No.3, Mahalakshmi Nagar, Tadepalligudem, W.G.Dist.

OP4: Lankalapalli Madhusudhana Rao, S/o.Surya Rao, Hindu, Male, a/a 66 Yrs, Occupation: Business, Prop: M/s.Saanvi wines, Prathipadu, Pentapadu (m), W.G.Dist., R/o.D.No.2-14-3/2, Gunduvari Street, Tadepalligudem, W.G.Dist.

OP5: Yadlapalli Tilak kumar, S/o.Y.Satyanarayana, Hindu, Male, a/a 43 yrs, Occupation: Business, Prop: M/s.Nandini Wines, D.No.16-2, Athili, W.G.Dist., R/o.D.No.7-28-9/5, Road No.3, Mahalakshmi Nagar, Tadepalligudem, W.G.Dist.

OP6: Yadlapalli Pavan Kumar, S/o.Y.Satyanarayana, Hindu, Male, a/a 46 yrs, W/as. Sr.Executive, Godrej Agrovet Limited, Sitanagaram, Chintalapudi (M), W.G.Dist., R/o.Near Venkateswara Swamy Temple, Kakarlapalli Road, Sathupalli, Khammam Dist.

OP7: Dadi Chinna Babu, S/o.D.Parasu ramaiah, Hindu Male, a/a 39 Yrs, Occupation, Business, Prop.M/s. Harika Industries, #4-66, Arugolanu, T.P.gudem (M), W.G.Dist, R/o.LIG-93, APHB Colony, Tadepalligudem, W.G.Dist.

పై నెంబర్ దావాలో వాదికి రావలసిన బాకీ రాబట్టుకునేందుకు గాను మీపై దావా దాఖలు చేసియున్నారు. పై దావాలో మీరు అపోనెంట్స్ అయి ఉన్నారు. మీకు ఎన్నిపర్యాయములు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీకోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది.25-06-2025న తేదికి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉదయం గం.10.30 ని॥లకు మీరు స్వయముగా గాని, అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనిచోసదరు దావా మీకు పరోక్షంగా తీర్మానించబడును.

ఫోర్‌మెన్/సీనియర్ మేనేజర్
డిస్ప్యూటెంట్ కంపెనీ, ఏలూరు, ఏలూరు జిల్లా.

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా

A.A.C.F. No. 114/2024

Between:
M/s. Shriram Chits (India) Pvt. Ltd., Tanuku (Formerly known as M/s. Shriram Chits Pvt. Ltd, Tanuku)
...Petitioner/ D.Hr
AND
Karri Satyanarayana Reddy and Others
...Respondents/ Opponents

Opp-1. Karri Satyanarayana Reddy, S/o. Nagireddy, Hindu, Male, a/a 42 years, D.No. 17-79/1, Kovvuri vari Street, Penugonda, Penugonda Mandal, W.G.Dist.,

Opp-3. Yalangi Satya Prasad, S/o. Krishna Prasad, Hindu, Male, a/a 57 years, D.No. 64-14-7/3, Durgaiah thota, Prathap Nagar, Kakinada (Urban), E.G.Dist.,

Opp-6. Talluri Suni Christiana, W/o Gonupati Puma Babu, Hindu, Female, a/a 36 years, D.No. 3-8, Sivarao peta, Marteru, Penumantra Mandalam, W.G.Dist.,

పై నంబరు దావాలో అపోనెంట్స్ OP1, OP3 & OP6 అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం **ది. 24-06-2025వ తేదీన వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం 10.30 ని॥లకు** శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 24-06-2025

(శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
M/s. శ్రీరామ్ చిట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్ప్యూటెంట్
E.SRINIVASA BABU
Advocate, Eluru

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా

A.A.C.F. No. 120/2024

Between:
M/s. Shriram Chits (India) Pvt. Ltd., Tanuku (Formerly known as M/s. Shriram Chits Pvt. Ltd, Tanuku)
...Petitioner/ D.Hr
AND
Ch.Babu Rao and Others
...Respondents/ Opponents

Opp-1. Ch.Babu Rao, S/o. Pentayya, Hindu, Male, a/a 66 years, D.No. 1-64, Tanuku Mandalam, Mandapaka.

Opp-3. Jagadish Kumar, S/o. Ramachandra Rao, D.No. 1-50, Mandapaka (Rural), Tanuku Mandalam, W.G.Dist.,

పై నంబరు దావాలో అపోనెంట్స్ OP1 & OP3 అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం **ది. 24-06-2025వ తేదీన వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం 10.30 ని॥లకు** శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 24-06-2025

(శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
M/s. శ్రీరామ్ చిట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్ప్యూటెంట్
E.SRINIVASA BABU
Advocate, Eluru

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ / ఆర్బిట్రేటర్, ఏలూరు, ఏలూరు జిల్లా

A.A.C.F. No. 110/2021

Between:
M/s. Shriram Chits (India) Pvt. Ltd., Tanuku (Formerly known as M/s. Shriram Chits Pvt. Ltd, Tanuku)
...Petitioner/ D.Hr
AND
K.Rajya Lakshmi and Others
...Respondents/ Opponents

Opp-2. Vara Uday Kumar, S/o. Datha Varaprasad, Hindu, Male, a/a 51 years, R/o. D.No. 49-4-12, Subbaraopeta, Rajahmundry (Urban), E.G.Dist.,
O/o. Junior Assistant, Govt. Degree College (A), Rajahmundry,

Opp-4. Karem Chandraiah, S/o. Sundara Rao, Hindu, Male, a/a. 36 years, R/o. D.No. 4-45, Harijana Veedhi, Taderu, Bhimavaram, W.G.Dist.,

పై నంబరు దావాలో అపోనెంట్స్ OP2 & OP4 అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు మీ హాజరు నిమిత్తం **ది. 24-06-2025వ తేదీన వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం 10.30 ని॥లకు** శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, ఏలూరు వారు ఎదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై సంజాయిషీ ఇచ్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 24-06-2025

(శ్రీ డిప్యూటీ రిజిస్టరర్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్ వారి ఉత్తర్వుల ప్రకారం)
M/s. శ్రీరామ్ చిట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ అడ్వకేట్ ఫర్ డిస్ప్యూటెంట్
E.SRINIVASA BABU
Advocate, Eluru